౧౦ సం॥లుగా గ్రామాభివృద్ధి గౌరవ కులపతి రాజయక్ష్మ నివారణ కలకత్తా-25 వారి చేతనూ చేయబడిన పరీక్షలు చేయబడి నిరూపితమైన
సిద్ధమకరధ్వజం
శరీరమునకు పుష్టి, బలము, వరములపట్టు వృద్ధి చురుకుదనమును, మేధాశక్తి నివృద్ధి చేసి, సరవ శరీరమునకు అధిక బలము చేకూర్చుటలో దీనికి మించిన ఔషధము లేదు.
ఆంధ్ర ప్రదేశ్ సాధు సంఘం ఆక్సిట్రేడ్స్ సంజీవిని
ఫులబాగ్ రోడ్ విజయవాడ-1 ఫోన్ నం. 74157

ఉదయం
PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA
ఆంధ్రపత్రిక
విజయవాడ
ఆదివారం
12-5-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49
FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO
సంపుటం : 61
సంచిక : 40
పుటలు : 4
వెల : 18 పైసలు

ఆల్విన్స్ రిఫ్రిజిరేటర్స్
వేడి కాని మీ ఇంటిని ఆనందమయం చేసుకోండి.
మన్నిక ఎక్కువ, ఖర్చు తక్కువ,
వివిధ సైజులలో లభించును.
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్,
(H. O.) లబ్బీపేట, విజయవాడ—10.
బ్రాంచీలు: వైజాగ్, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు & గుంటూరు.

పంజాబ్ ప్రధాన న్యాయమూర్తి నియామకంలో సీనియారిటీ త్రోసివేత: న్యాయమూర్తి రాజీనామా

చండీఘర్, మే 11 : తమను కాదని న్యాయమూర్తి శ్రీ రంజిత్‌సింగ్ సరులను పంజాబ్, హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించినందుకు నిరసనగా ఆ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. సి. పండిట్ తమ పదవికి నేడు రాజీనామా ఇచ్చారు.

న్యాయమూర్తి శ్రీ సరులా ఈ వేళ పంజాబ్, హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ స్వీకార ప్రమాణం చేశారు.

"నన్ను త్రోసిపుచ్చడం వల్ల హైకోర్టు న్యాయమూర్తి పదవికి రాజీనామా చేయడమే నేను అనుసరించదగు గౌరవ ప్రదమైన మార్గం. అందువల్ల నా రాజీనామాను మీకు సమర్పిస్తున్నాను" అని న్యాయమూర్తి శ్రీ పండిట్ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి పంపిన తమ రాజీనామాలేఖలో తెల్పారు.

న్యాయమూర్తి శ్రీ పండిట్ 1960 మార్చి 4వ తేదీన పంజాబ్, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియుక్తులయ్యారు. న్యాయమూర్తి శ్రీ సరులా 1965 ఏప్రిల్ 1వ తేదీన నియమించబడ్డారు.

న్యాయమూర్తి శ్రీ సరులా నిన్న రిటైరైన న్యాయమూర్తి శ్రీ బి. కె. ఖుజార్ స్థానే ప్రధాన న్యాయమూర్తి అయ్యారు.

3 సూత్రాల పథకానికి రైల్వే సిబ్బంది జాతీయ కార్యాచరణ సంఘం తిరస్కృతి

న్యూఢిల్లీ, మే 11 : రైల్వే సిబ్బంది సమ్మెను అంతమొందించడానికి ప్రభుత్వం సూచించిన మూడుసూత్రాల పథకాన్ని రైల్వే సిబ్బంది పోరాట సమన్వయ సంఘపు కార్యాచరణ సంఘం నేడు తిరస్కరించింది.

మూడు సూత్రాల పథకం ఆచరణ సాధ్యం కాదని, అందువల్ల అనామోదనీయమని కార్యాచరణ సంఘం పేర్కొన్నది.

రైల్వే సిబ్బంది నాయకుల విడుదల, సంప్రదింపులు తిరిగి ప్రారంభం, సమ్మె ఉపసంహరణ ఒకసారి జరగాలని ఈ మూడు సూత్రాల పథకంలోవున్నది.

ప్రస్తుత పరిస్థితిలో "సమ్మె ఉపసంహరణ అన్న ప్రశ్నలేదని" కార్యాచరణ సంఘం స్పష్టం చేసింది. అయితే వివాదాన్ని సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవడానికి సుముఖత వ్యక్తంచేస్తూ, "ప్రభుత్వంనుంచి ప్రతిపాదనవస్తే సంప్రదింపులలో పాల్గొనడానికి తాను సిద్ధంగా వున్నట్లు సంఘం తెలిసింది.

రైల్వే సిబ్బంది సమ్మె ఫలితంగా ఉత్పన్నమైన పరిస్థితిని చర్చించడానికి నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్న పార్లమెంటరీ ప్రతిపక్ష నాయకులనుంచి వచ్చిన లేఖను పరిశీలించిన అనంతరం కార్యాచరణ సంఘం ఈ నిర్ణయం తీసుకున్నది.

అరెస్టు చేయబడిన నాయకులను, రైల్వే సిబ్బందిని విడుదల చేయాలని సంప్రదింపులను అవి విచ్ఛిన్నమైన అంశంనుంచి తిరిగి ప్రారంభించాలని ప్రధానితో సమావేశంలో ప్రతిపక్ష నాయకులు సూచించారు. ఈ సూచన "కార్యాచరణ సంఘం ఆలోచనకు అనుగుణంగా వున్న"దని సంఘం పేర్కొన్నది.

పథకం అందలేదు : పార్వతీకృష్ణన్ వెల్లడి

రైల్వే సిబ్బంది సమ్మెను అంతమొందించడానికి ప్రభుత్వం ప్రతిపాదించిన పథకం సమన్వయ సంఘానికి అధికార పూర్వకంగా అందలేదని, అందువల్ల దానిని ఆమోదించడం లేదా తిరస్కరించడం అన్నప్రశ్న లేదని మిత వాద కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యురాలు, సమన్వయ సంఘం సభ్యురాలు శ్రీమతి పార్వతీ కృష్ణన్ నేడు మద్రాసులో పత్రికా విలేఖరుల సమావేశంలో తెలిపారు.

సమన్వయ సంఘం సభ్యులలో అభిప్రాయ భేదాలు లేవని ఆమె అన్నారు. సమ్మెను నడిపిస్తున్నది. కార్మిక సంఘటనగాని రాజకీయ సంఘటనకాదని ఆమె అన్నారు.

ఢిల్లీ వర్గాల విచారం

ప్రధానమంత్రి నిన్నటదినం ప్రతిపక్షనాయకులతో జరిపిన సమావేశంలో వ్యవసాయమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ ప్రతిపాదించిన మూడు సూత్రాల పథకాన్ని శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఆయన సహచరులు తిరస్కరించినందుకు నిన్నరాత్రి ఢిల్లీలో అభిజ్ఞవర్గాలవారు విచారం వ్యక్తం చేశారు.

పరోక్షంగా ప్రధానమంత్రి మద్దతుగల ఈ కొత్త ప్రతిపాదనను శ్రీ ఫెర్నాండెజ్ ఆయనవర్గం తిరస్కరించడంవల్ల వారికి రాజకీయ ఉద్దేశ్యాలు కలవనీ, జాతీయ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయాలని వారు స్థిర నిశ్చయంలో ఉన్నారనీ ధ్రువపడినట్లు ఈ వర్గాలవారు అన్నారు.

మంతనాలకు అవకాశం కల్పించడానికి నిర్బంధంలో ఉన్న నాయకులను విడుదల చేయాలన్నది ఇంతవరకు ప్రతిపక్ష నాయకులు ప్రధానమైన సూచనగా ఉన్నదనీ, నిన్న రూపొందించబడిన పథకంలో అందుకుపూర్తిగా అవకాశం కల్పించాలనీ అభిజ్ఞవర్గాలవారు తెల్పారు. సమ్మె బెదరింపులేకుండా మంతనాలకు హాజరు కావలసిందని మాత్రమే శ్రీ ఫెర్నాండెజ్‌ను, ఆయన సహచరులను కోరడం జరిగిందని వారు వివరించారు.

కళ్యాణసుందరం విజ్ఞప్తి

మద్రాసు, మే 11 : రైల్వే సమ్మెను అంతమొందించేందుకు సిబ్బంది సమన్వయ సంఘంతో చర్చలు తిరిగి ప్రారంభించవలసిందిగా కేంద్ర ప్రభుత్వం మీద పత్రికా ముఖత్వం తీసుకు రావలసిందని పార్లమెంటు సభ్యుడు, సమన్వయ సంఘం సభ్యుడు అయిన శ్రీ ఎం. కళ్యాణసుందరం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రతిష్టంభనను అంత మొందించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు ప్రధాన మంత్రికి టెలిగ్రామ్‌లు పంపాలని ఆయన సూచించారు.

బోనస్, ప్రభుత్వరంగం సంస్థలలో సమాన జీతాలు ఇచ్చేవిలులేదని ప్రధానమంత్రి చెప్పినప్పటికీ పరిష్కార సాధనకు ఇంకా అవకాశం ఉన్నదని ఆయన అన్నారు.

ఆనందన్ నంబియార్ విమర్శ

రైల్వే సిబ్బంది సమ్మె పరిష్కారానికి ప్రధానమంత్రి సూచించిన ప్యాకేజి పథకం ఎంతమాత్రం ఆమోదనీయం కాదని రైల్వే సిబ్బంది జాతీయ సమన్వయ సంఘం తాలూకు డక్షిణ ప్రాంతీయ సంఘం సభ్యుడు శ్రీ టి. ఆనందన్‌నంబియార్ నిన్న ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు.

110 మైళ్ల దూరం ఎనిమిది గంటలు ప్రయాణించిన జి. టి.

నెల్లూరు, మే 11: మద్రాసునుంచి నెల్లూరుకు నిన్న జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించిన అంధ్రుత్రిక విలేఖరి మద్రాసు సెంట్రల్ స్టేషన్‌లో పోలీసులు టిక్కెట్లు జారీ చేయడాన్ని చూశారు. ప్లాట్‌ఫారంలపై గాని, గేట్ల వద్ద గాని టిక్కెట్ కలెక్టర్లు లేరు. ఒక మూల గేటు వద్ద ఒక వ్యక్తి నిలబడి వున్నాడు. మిగతావి తెరిచే వున్నాయి. జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో కూడా టిక్కెట్ కలెక్టర్లు లేరు.

రైలులో టిక్కెట్ వున్న ప్రయాణికుల కన్నా లేనివారే ఎక్కువ మంది ఉన్నారు. ప్రయాణికుల సంఖ్య అతి స్వల్పంగా వున్నది. మార్గ మధ్యలో స్టేషన్‌లు దాదాపు అన్నీ అంధకారంలో వున్నాయి. దీపాలు లేవు. మనుషులు లేరు. నెల్లూరులో కూడా టిక్కెట్ అడిగే వారు లేరు.

ఎక్స్‌ప్రెస్‌లో కక్కూర్పులు గరిష్ఠంగా వున్నాయి. రైలులో నీటి సరఫరా లేదు. చాలా కంపార్ట్‌మెంట్లలో దీపాలు లేవు.

అంతేగాక 10 వ తేదీ రాత్రి 8 గంటలకు మద్రాసు సెంట్రల్ నుంచి బయలుదేరిన ఎక్స్‌ప్రెస్ 11 వ తేదీ తెల్లవారు జామున 4 గంటలకు నెల్లూరు చేరింది. అంటే 110 మైళ్ల దూరం 8 గంటలు ప్రయాణం చేసింది. మద్రాసు నెల్లూరు మధ్య పెక్కు చోట్ల సిగ్నల్స్ గాని, మార్గం క్లియరెన్స్ గాని యివ్వకపోవడం వల్ల రైలు ఆగిపోవలసి వచ్చింది. (స్వ.వి)



రైల్వే సిబ్బంది నాయకులకు చిత్తశుద్ధిలేదు: ప్రధాని విమర్శ

న్యూఢిల్లీ, మే 11: సమ్మె వల్ల ఉత్పన్నమైన పరిస్థితిని పరిష్కరించడానికి రైల్వే సిబ్బంది నాయకులు చిత్త శుద్ధితో ప్రయత్నించడం లేదని, కార్మికులలో స్థిరత్వం నడవలన్న కోర్కె ప్రభుత్వానికి లేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు పేర్కొన్నారు.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశ కాలంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఆఫీసు సమావేశంలో ప్రసంగిస్తూ సంప్రదింపుల ద్వారా పరిష్కారానికి ప్రభుత్వం తొలినుంచి సుముఖంగా వున్నదని, కాని కార్మిక నాయకులు వ్యవధి సంపాదించడం కోసం మార్గంగా సంప్రదింపులను వినియోగించుకున్నారని ఆమె ఆరోపించారు. ఏప్రిల్ 20 వ తేదీన ప్రారంభమైన సంప్రదింపులు జరుగుతూవుండగానే సమ్మె నోటీసు జారీ అవడాన్నిబట్టి యిది ముందువున్నదని ఆమె అన్నారు.

ప్రభుత్వం కార్మిక వ్యతిరేకం కాదని, రైల్వే సమ్మెను నివారించడానికి ప్రభుత్వం తాను చేయగలిగిందంతా చేసిందని శ్రీమతి గాంధి అన్నారు. వారికోర్కెలలో కొన్నింటిని ఆమోదించడం సాధ్యంకాదని, అవి ఆమోదిస్తే మొత్తం ఆర్థిక వ్యవస్థ తుత్తునియలు అవుతుందని ఆమె చెప్పారు.

గడచిన నాలుగయిదు సంవత్సరాలలో శ్రామిక వర్గానికి ఎన్నో ప్రయోజనాలు సమకూర్చబడ్డాయని, కాని దురదృష్టవశాత్తు కార్మికులు ఈ విషయాన్ని అర్థం చేసుకోలేదని ఆమె అన్నారు.

ఉత్పత్తి పెరుగుదల వేతనాల పెరుగుదలకు అనుగుణంగాలేని మాట కూడా నిజమేనని శ్రీమతిగాంధి పేర్కొన్నారు. రైల్వేసిబ్బంది దేశఆర్థిక వ్యవస్థలో కీలకమైన స్థానంలో ఉన్నారని, వాని యిది దుర్వినియోగ పర్చబడుతున్నదని ఆమె అన్నారు. ఆందోళనలు, సమ్మెలు ధరల తగ్గింపునకు ఎలా తోడ్పడతాయో తమకు అర్థం కావడంలేదని ఆమె పేర్కొన్నారు.

జాతీయ వేతన స్వరూపం సవరణపట్ల వ్యక్తిగతంగా తాను సుముఖులనని, కాని యిది తెల్లవారేసరికి జరగగలదనికాదని శ్రీమతి గాంధి చెప్పారు. ప్రస్తుత తులాజాసస్థితి తలకిందులు చేయకుండా దానిని ఎంతో వివేకంగా పరిశీలించవలసివున్నదని ఆమె అన్నారు.

ప్రతిపక్ష నాయకులతో తాము నిన్న జరిపిన సమావేశంలో రూపొందిన మూడు సూత్రాల పథకం ప్రభుత్వం ప్రతిపాదించినదికాదని, "సమావేశానికి హాజరైన వారిలో ఒకరు" ప్రతిపాదించినట్టేదని ఆమె చెప్పారు. ఇదమిత్థమైన సూచనపట్ల ప్రతిపక్ష నాయకులకు ఆసక్తి లేదని, ప్రస్తుతం నిర్ణయంలోవున్నవార్ని ఏడుదల చేయాలంటే వారు సమయం వెళ్లమార్చారని ఆమె విమర్శించారు.

అన్ని ముఖ్యమైన చోట్లకు అదనపు బస్సులు: రవాణా కమీషనర్ ఆదేశం

విజయవాడ, మే 11: రైల్వే సమ్మె దృష్ట్యా, అన్ని ముఖ్యమైనచోట్లకు అదనపు బస్సులను నడపడానికి అనుమతి ఇవ్వవలసిందని రాష్ట్రంలోని రోడ్డు రవాణా అధికారులను రాష్ట్ర రవాణా కమీషనర్ ఆదేశించారు. ఆర్. ఎం. ఎస్. సంస్థలను బస్సులను తీసుకు వెళ్లవచ్చునని కూడా ఆయన ఆదేశించారు. బస్సు నడకకు అంతరాయం కలగకుండా ఇందువల్ల ఎలాంటి సర్వీసులకు భంగం కలగదని పేర్కొన్నారు.

విజయవాడ ఆర్. టి. సి. శ్రీకేశవపిళ్లై నిన్న పత్రికల వారితో మాట్లాడుతూ విజయవాడనుంచి మద్రాసు, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, హైదరాబాదులకు ప్రత్యేక బస్సులు నడుస్తున్నాయనీ, ఎలాంటి సంచులను కూడా వాటిలో సంపుతున్నారనీ చెప్పారు. బస్సు నడకకు అంతరాయం కలగకుండా ఉండేందుకు నాన్ డీసెల్ ఆయిల్ సరఫరా పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలిస్తున్నామన్నారు

విజయవాడ మార్షలింగ్ యార్డులో హాజరు తగ్గుదల

హైదరాబాద్, మే 11 : ఇక్కడకు వచ్చిన అధికార వివేదికల ప్రకారం, విజయవాడ మార్షలింగ్ యార్డులోహాజరు నేడు బాగా తగ్గింది. సమలలోనికి రానివారి సంఖ్య 90 శాతం వరకు ఉంది. సికింద్రాబాదునుంచివచ్చిన ఏడెనిమిది కార్మికులతో మార్షలింగ్ యార్డు పని చేసింది.

విజయవాడలో రన్నింగ్ సిబ్బందిలో 50 శాతం హాజరు అయినట్లు తెలిసింది. ఆఫీసు సిబ్బంది హాజరు కొంత మెరుగయింది. విజయవాడ డివిజనులో రైళ్ల రాకపోకలు మామూలుగానే ఉన్నాయి. బొగ్గు, సూనాలు రీసుకు పోయేదానికి గూడ్సు రైళ్లు ఈవేళ నడుతున్నాయి.

ఫైర్‌మన్‌కు దెబ్బలు

కాచిగూడ—సికింద్రాబాద్ మధ్య నడిచే ఒక లోకల్ రైలుకు చెందిన ఫైర్‌మన్‌ను నిన్నరాత్రి రైల్వే ఆసుపత్రిలో చేరారు. రైలు సుజ్జిమండి గేటుదాటుతుండగా తనకు రాయిదెబ్బతగిలినట్లు ఆతడు ఫిర్యాదు చేశాడు.

అల్‌గూడాలోకోషెడ్‌లోని కార్మికులలో 75 శాతంమంది నేడు సమలలోనికి వెళ్లలేదు. మధ్యాహ్నపు రైల్వే వెల్ఫేర్‌కార్డులో 50.5 శాతంమంది హాజరుకావటట్లు పేర్కొన్నారు.

జంటనగరాలలోని అన్ని స్టేషన్లుమామూలుగా పనిచేశాయి. ఎక్కడా ఎలాంటి అడ్డంకు లేదు. పి. టి. ఐ.

రైళ్ల నడక మెరుగుదల

హైదరాబాద్, మే 11: నేడు పాసెంజర్, గూడ్సురైళ్ళ నిర్వహణలో అధ్యంత సంతృప్తికరమైన ప్రగతి సాధ్యమైంది.

దక్షిణ మధ్య రైల్వేలోని బ్రాడ్‌గేజి, మీటర్‌గేజి మార్గాలలో దాదాపు అన్ని మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళు సవరించబడిన కాల ప్రణాళిక ప్రకారం నడపబడుతున్నాయి. ప్రతిస్టేషన్‌లోనూ పాసెంజర్ సర్వీసులు కూడా సజావుగా నడుస్తున్నాయి. హైదరాబాద్ సికింద్రాబాద్ ప్రాంతంలో సబర్బన్ రైళ్ళన్నీ నడిచాయి.

సింగరేణి గనుల నుంచి బొగ్గు రవాణా అయింది. విద్యుత్ రవాణా బాగా జరిగింది. సాధారణ సరుకుల రవాణా కూడా జరిగింది. దక్షిణ రైల్వేలో పరిస్థితి మెరుగుపడడంతో పరస్పర మార్పిడి సంతృప్తికరంగా జరిగింది. గూడూరు వద్ద 17 గూడ్సురైళ్ళ మార్పిడి జరిగింది.

సోలాపూర్ డివిజన్‌లో 99శాతం మంది, హుబ్లీలో 95 శాతం మంది, సికింద్రాబాద్‌లో 85 శాతం మంది, విజయవాడలో 64 శాతం మంది పనికి హాజరైనారు. ప్రధాన కార్యాలయంలో హాజరు పరిస్థితి 50 శాతంకైగా మెరుగు పడింది.

కొట్టాయం, మే 11 : నడ్డక్కరవద్ద పెద్ద మట్టిపెళ్ళ విరిగిపడింది. అయిదుగురు దానికింపడి చనిపోయారు. ఇక్కడ కొండలు పగులకొట్టే పనిలో కొందరు పనివారుఉన్నారు. అప్పుడే భారీవర్షం కురిసినందున, మట్టిపెళ్ళ విరిగిపడి ఈ ప్రమాదం సంభవించినట్టు చెబుతున్నారు.

కేరళ మంత్రివర్గం పరిస్థితి విషమం

కొచ్చిన్, మే 11 : కేరళ ముస్లింలీగు శాసన సభ్యులు ఆరుగురు మాతృ సంస్థ నుంచి వేరి రాష్ట్రంలోని విశ్రమ మంత్రి వర్గానికి మద్దతును ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించడంతో రాజకీయంగా ఏర్పడిన పరిస్థితి కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి పరుషపరచడం జరిగింది.

"పరిస్థితి నిజంగా విషమంగా వుంది" అని ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చెప్పారు.

ఈ లోగా దేనికుళంలో విశ్రాంతి తీసుకుంటున్న గవర్నరు శ్రీ నాంచూ నేటి సాయంకాలానికే రాజధానికి చేరుకుంటున్నారు. ఆయన కార్యక్రమంలో మార్పులు రాష్ట్రములో రాజకీయ పరిస్థితి కారణమని చెబుతున్నారు.

వ్యాఖ్యానించడానికి ముఖ్యమంత్రి నిరాకరణ

తిరువేంద్రం, మే 11 : ప్రతిపక్షంలో కూర్చోవాలని ఆరుగురు తిరుగుబాటు ముస్లిం లీగ్ శాసనసభ్యులు చేస్తున్న నిర్ణయంగూర్చి వారివద్ద నుంచి లేఖ అందేవరకు ఎలాంటి వ్యాఖ్య చేయడానికి సి. పి. ఐ. కి చెందిన ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమేనన్, రాష్ట్రగవర్నరుకు చెందిన హోంమంత్రి శ్రీ కె. కరుణాకరన్ నిరాకరించారు.

విజయవాడలో తిరుపతి దేవస్థాన కేంద్ర నిర్మాణం

విజయవాడ, మే 11 : తిరుపతి దేవస్థానం వారు విజయవాడలో ఒక టి. టి. డి. కేంద్రం నిర్మాణానికి యోచనలు చేస్తున్నారు. ఈ సందర్భంలోనే విద్యా సాంస్కృతిక శాఖల మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు, తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షులు శ్రీ సి. అన్నారావు, కార్యనిర్వాహక ఉద్యోగి శ్రీ పి. ఎస్. గోపాలరాజు, ధర్మకర్తల సంఘం సభ్యులు శ్రీ మాగంటి అంకినీడు ఎం. ఏ. గార్లు హైదరాబాద్ నుంచి ఇక్కడికివచ్చి గవర్నమెంటు ఆసుపత్రికి ఎదురుగా కొంత వరకు నిర్మాణం జరిగిఉన్న తుమ్మలపల్లివారి ఆడిటోరియం ప్రాంతాన్ని జిల్లాకలెక్టరు శ్రీ వేణుగోపాల్, మున్సిపల్ కమీషనర్ శ్రీ బి. పి. రావు, స్థానిక శాసనసభ్యులు అసెంబ్లీ పిపి, డాక్టర్ దమ్మాలపాటి రామారావు గార్లతో కలసి చూచారు.

గతంలో ఈ స్థలాన్ని శ్రీ తుమ్మలపల్లి వారి ఆడిటోరియం నిర్మాణానికి ప్రభుత్వం వారు పురపాలక సంఘానికి ఇచ్చారు. శ్రీ తుమ్మలపల్లి వారి నివాళం, పురపాలక సంఘం వారి నిధులు సుమారు రెండు లక్షల వరకు ఖర్చుచేసి కొంత వరకు నిర్మాణం సాగించారు. దాదాపు 20 సంవత్సరాలుగా అది ఆ స్థితిలో పూర్తి కాకుండా ఉండిపోయింది. సుమారు రు. 10 లక్షలు అయినా ఉంటే కాని ఇది పూర్తి కాదని చెప్పబడుతున్నది. అంత ఆర్థిక స్థోమత పురపాలక సంఘానికి ప్రస్తుతానికి లేదని భావిస్తున్నారు.

ఇప్పుడీ స్థలంలో తిరుపతి దేవస్థానం వారు స్వంత ఖర్చుతో తమ కేంద్రం నిర్మాణానికి సుముఖతను వ్యక్తం చేస్తున్నారు. మంత్రి శ్రీ కృష్ణారావుగారు ఈ విషయంలో చొరవ తీసుకుని, కృష్ణాజిల్లా కలెక్టరు మున్సిపల్ కమీషనర్‌లతో సమాలోచనలు సాగించారు. విరాళమిచ్చిన శ్రీ తుమ్మలపల్లి, వారితోను, సొమ్ము ఖర్చుచేసిన పురపాలక సంఘంలోను అవసరమైన చర్చలు జరిపి, ఈ స్థలంలో టి. టి. డి. కేంద్రం నిర్మాణం కొనసాగించవచ్చునని అభిప్రాయం ఈ సమాలోచనలలో స్థూలంగా వ్యక్తమైంది. ముఖ్యమంత్రి పురపాలక మంత్రి, దేవాదాయశాఖామంత్రి విద్యామంత్రి కలిసి త్వరలో హైదరాబాద్‌లో తుది నిర్ణయాల చేయగలరనివిద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ఈ సమాలోచనలు అనంతరం విలేఖరులకు చెప్పారు.

పరిహారం లేకుండా లభించే భూములు పేదలకు పంపిణీ చేసేస్తే ఆ భూస్వాములు పేద వాళ్లైపోరూ కొద్దో గొప్పో!"

గొప్ప క్రమశిక్షణతో నడుపబడుతున్న పాఠశాల
టాగూర్ కాన్వెంటు హైస్కూలు (రిజిస్టర్డు)
(నర్సరీ, 1 వ తరగతి నుండి 9వ తరగతి వరకు)
(గవర్నమెంటు వారిచే ఆమోదింపబడినది)
గాంధినగరం—కాకినాడ, (HO) మైసూరు
ప్రజలలోనూ, ప్రభుత్వములోనూ గొప్పపేరు గాంచిన ఈ పాఠశాలలో చదవుతున్న బాలబాలికలు మంచిమార్కులతో ఉత్తీర్ణులైనారు. హాస్టలులో ఉన్న బాలురందరు మంచి మార్కులతో ఉత్తీర్ణులైనారని తెలియజేయుటకు మేమెంతయో ఆనందించుచున్నాము.
1100 బాలబాలికలు, 70 మంది ఉద్యోగ బృందముతో మంచి హాస్టల్ వసతి కలిగి మైసూరు మాజీ సైనికోద్యోగులచే నడుపబడుతున్నది.
1—5—74 నుండి 30—6—74 తేది వరకు క్రొత్త అడ్మిషన్లు స్వీకరింపబడును.
"మంచి ఫలితములకు ఇంతకు మించిన పాఠశాలను మరియెన్నుకోలేరు."
ఇంగ్లీషు మీడియంలో చేరదలచిన వారికి
నర్సరీ మరియు 1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు
ప్రత్యేక పాఠశాల హాస్టల్ వసతి కలవు.

తారకిరామ పిక్చర్స్—మద్రాసు
మిత్రులారా!
ఈ నెల 15, 16 తేదీలలో గుంటూరులో మేము ప్రకటించిన మా చిత్రం కాలాను మాటంగు కార్యక్రమాలు రైల్వేవారల సమ్మె కారణంగా, పోలీసు బందోబస్తు వగైరా ఇబ్బందుల కారణంగా, వాయిదా వేయదమైనదని చెప్పడానికి ఎంతగానో బాధపడుతున్నాము.
మాపై అభిమానము చూపి మాతో సహకరించడానికి ఉత్సాహం చూపిన N. T. R. అభిమానులకు, మిత్రులకు, ప్రజలకు మా కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఇదే కార్యక్రమాన్ని వచ్చే మాసంలో జరిపించాలనుకుంటున్నాం. కనుక ఆ తేదీలు త్వరలో తెలియజేస్తామని, ఇదే ఉత్సాహాన్ని చూపమని ప్రార్థిస్తున్నాం
పై కారణాలవల్ల 15 వ తేదీన గుంటూరులో జరిగే శ్రీ శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు గారి స్మారక సభలో నటరత్న, పద్మశ్రీ N. T. రామారావుగారు పాల్గొనే అవకాశం లేకపోయింది కనుక మిత్రులందరూ గ్రహించ కోరుతున్నాం.
కె. దేవీవరప్రసాద్, B.E.,
నిర్మాత.



గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. షష్ఠి : 1974 వ సం. మే 12 ఆదివారం
అది : బ. షష్ఠి : రా. 11.24 ఉత్తరాషాఢ: రా. 11.10, శేషవర్జ్యం : ఉ.6.58 వరకు వర్జ్యం : రా. 3.40 మొదలు 5.28 వరకు.
1974 వ సం. మే 13 సోమవారం
సౌమ్య : బ. సప్తమి : రా. 1.50, శ్రవణం: రా. 2.09, వర్జ్యం: లేదు.

ఆవలంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పనివర ఱుప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
కొరవులము పరమ ధర్మవధముల తెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. షష్ఠి : ఆదివారం

మూడు సూత్రాల పథకం

—:o:—

ఈ మధ్య కొన్ని సూత్రాలు కలవరాలు వెలువడటం పరిపాటి అయిందన వచ్చు. వాటిలో కొన్ని అమలుచెయ్యకుండాపోతే మరికొన్ని చాలా మంది ఆమోదం పొందగలుగుతున్నాయి. మొత్తం మీద ఒక సమస్య ఎదురైనపుడు సూత్రాలతో నిండిన పథకాలు మంచి ప్రచారంలోకి వస్తున్నాయి. రైల్వే సమ్మె సందర్భంలో మూడు సూత్రాల పథకం ఒకటి వెలువడుతుందని ఆశించని వారు ఉండరు.

దక్షిణ మధ్య రైల్వేలో మామూలు పరిస్థితి

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, మే 11: దక్షిణమధ్య రైల్వే మండలంలో నేడు రైల్వే ఉద్యోగుల పోజరు మరింత మెరుగు కావడంతో మామూలు పరిస్థితులు వెలకొంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేటి మధ్యాహ్నం పత్రికా విలేకరులకు తెలియ జేశారు.

రైల్వే సిబ్బంది సమ్మె పరిణామాల సమీక్షా సంఘ సమావేశానంతరం ఆయన ఈ విషయం తెలిపారు.

గత మూడు రోజులుగా దాదాపుగా ఈ రైల్వే మండలం ఉద్యోగులు గైర్హాజరు అవుతున్నా, గుంతకల్లు డివిజన్‌లో నేడు 25 శాతం ఉద్యోగులు పనులకు హాజరైనారని ఇది విశేషమైన పరిణామమని ఆయన చెప్పారు.

నేటి మధ్యాహ్నానికి అరెస్టు అయిన వారి సంఖ్య 524 కు పెరిగింది. వీరిలో 145 మంది అంతరంగిక భద్రతా చట్టం క్రింద 219 మంది దేశరక్షణ నిబంధనల కింద అరెస్టు అయినారు.

గుంతకల్‌లో దాడి

బిట్రగుంటలో నిన్న రాత్రి ఆదిశేషయ్య అనే రైల్వే ఉద్యోగి మరొక ఇద్దరితో కలిసి తన కార్యాలయంనుంచి పని పూర్తి చేసుకొని ఇంటికి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని కొందరు వ్యక్తులు వారిపై దాడి జరిపి ఆదిశేషయ్యను తీవ్రంగా గాయపరచారు. రైల్వే మజ్దూర్ సంఘం కార్యదర్శి అయిన శ్రీ ఆదిశేషయ్యకు తల పైన బలమైన గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది. ఆయన బిట్రగుంట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందుగురించి దర్యాప్తు కొనసాగుతున్నది.

దక్షిణమధ్య రైల్వేలో నిన్న 167 రైళ్లు నడిచినవి. నేటి పరిస్థితి సంతృప్తికరంగా వున్నదృష్ట్యా నేడు— రేపట్లో మరి కొన్ని రైళ్లు పెంచాలని ఆలోచన వున్నదని ప్రభుత్వ అధికారి చెప్పారు.

వెండి ధర

మే 11

హైదరాబాదు మార్కెట్
వెండి 1 కిలో రు. 1150—00
„ 10 గ్రాములు రు. 12—00

గమనిక

షూజా బొమ్మలు అందక పోవటంవలన ఈ వారం వేయలేక పోతున్నాము —సం,

ఉంది. సమ్మె విరమణ, అరెస్టయిన కార్మిక నాయకుల విడుదల, మంతనాలు కొనసాగింపు—పథకంలోని ఈ మూడు సూత్రాలు అందరికీ అంగీకార యోగ్యంగా కనిపిస్తాయి. అయితే, ప్రభుత్వం వారికి, కార్మిక ప్రతినిధులకి ఒప్పందం కుదిరే అవకాశాలు తక్కువగా కన్పించి ఉండటం వలననే సమ్మె అనివార్యం అయిపోయిందన్న వాదాన్ని కాదనడం తేలిక కాదు. కార్మిక నాయకుల అరెస్టు కూడా తొందరపాటు పని అన్న అభిప్రాయం ఎందరిలో ఉంది. కార్మికులు, అధికారులు ఒకరి దృక్పథాన్ని మరొకరు అర్థం చేసుకొనడానికి తగిన ప్రయత్నాలు చేసి ఉన్నట్లయితే మంతనాలు జరుగకుండా ఆగిపోయే పరిస్థితి ఏర్పడి ఉండకపోవచ్చు. సమ్మె ఫలితంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న ప్రచారం బాగా జరుగుతోంది. కాని కార్మికులకోర్కెల న్యాయాన్యాయాలని విడమర్చి చెప్పే ప్రచారం అంత బాగా జరగడం లేదు. అధికారంలో ఉన్నవారికి ఇష్టంలేని సమ్మెలు మొదలైనప్పుడు ప్రతిపక్షాల ప్రతినిధులు కొందరు సమ్మె దారులకి దగ్గర కావచ్చు. వారికి సమ్మెదారులలో ఎంత పలుకుబడి ఉంటుందన్నది వేరే విషయం. రైల్వేకార్మికుల నాయకులే తమ పంతాలని వదులుకొని మంతనాలకు సిద్ధం కావచ్చు. ప్రభుత్వం, ప్రతినిధులు వారికి తగిన సహాయము, సహకారం ఇస్తే వారి పని కొంత తేలిక కాకతప్పదు. వేతనాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తూ వచ్చిన విధానాలన్నిటిని జాగ్రత్తగా పరిశీలించటానికి మంచి అవకాశ మొకటి ఇప్పుడు ఏర్పడింది. అధికారంలో ఉన్నవారు తమ ఈ అవకాశాన్ని వదలుకొనటం మంచిది కాదు. రైల్వే సమ్మె అతిత్వరలో ఆగిపోతుందని ఆశించని వారు ఉండరు.

బోనస్ కోర్కెను అంగీకరించకపోతే పరిష్కారం అసాధ్యం : రైల్వే ఉద్యోగుల సమన్వయ సంఘం ప్రకటన

న్యూఢిల్లీ, మే 11 : ప్రభుత్వ రంగం సంస్థలలో జీతాల సమానత్వం, బోనస్ యివ్వాలన్న కోర్కెలను తీర్చకపోతే పరిష్కారం సాధ్యంకాదని, రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ సంఘం నిన్న నోట ప్రకటనలో పేర్కొన్నది. శ్రీ జార్జి ఫెర్నాండెజ్ యిచ్చిన పట్నుగా యీ ప్రకటన జారీ అయింది.

కార్యాచరణ సంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 11 : చారిత్రాత్మకమైన తమ సమ్మెను శాంతియుతంగా, దీర్ఘాయుతంగా కొనసాగించాలని, పరిష్కారం విషయమై "ఏదోఒక పథకంగురించివచ్చిన వదంతులకు" ప్రాముఖ్యం యివ్వవలదని రైల్వే ఉద్యోగుల పోరాట జాతీయ సమన్వయ సంఘానికి చెందిన కార్యాచరణ సంఘం నిన్న దేశమంతటాగల రైల్వే సిబ్బందికి విజ్ఞప్తిచేసింది.

కార్యాచరణ సంఘం నిన్న ఇక్కడ సమావేశమై పరిస్థితిని సమీక్షించింది. ఎవరిదగ్గరనుంచి ఇంతవరకు తమకు ఎలాంటి ప్రతిపాదన అందలేదని సంఘం తెలియజేసింది.

ప్రతిపక్ష నాయకులకు ప్రధానికి మధ్య నిన్న జరిగిన సమావేశం ముగిసిన వెంటనే సమర్ ముఖర్జీ ఈ సమావేశంఫలితం ఏమిటని ప్రధానిని అడిగారని, ప్రధాని ఎలాంటి సమాధానం ఇవ్వలేదని కార్యాచరణ సంఘం ప్రతినిధి తెలియజేశారు.

అయినా ప్రతిపక్షం తరపున శ్రీ పెర్నాండెజను జైలులో కలుసుకోడానికి సి. పి. ఐ. నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా సమావేశానంతరం తన సంసిద్ధతను వెలిబుచ్చారని ఆ ప్రతినిధి అన్నారు.

సమ్మెరూపులపై ప్రభుత్వం సాధికపర్యలు తీసుకొంటున్నప్పటికీ, శాంతియుతంగా, క్రమశిక్షణతో జరుగుతున్న పోరాటానికి చెడ్డ పేరులేవడంకోసం కార్మికులపై విద్రోహ దమనకాండ నేరాలను ఆపాదించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నప్పటికీ మూడవ రోజుగా నిన్న కూడా రైల్వే ఉద్యోగుల నిరవధిక సమ్మె స్ఫూర్తిగా జరిగిందని కార్యాచరణ సంఘం తెలియజేసింది. కొన్నిచోట్ల బోల్ట్ నెట్టుతో బెదరించి రైల్వే ఉద్యోగులను పని లోకి బలవంతంగా రప్పిస్తున్నారని, మరికొన్ని చోట్ల రైల్వే ఉద్యోగులను వారికి కేటాయించబడిన గృహాలనుంచి ఖాళీ చేయిస్తున్నారని సంఘం ఆరోపించింది.

జైళ్లలో వున్న రైల్వే ఉద్యోగుల తదితరుల పట్ల అనుసరించబడుతున్న క్రౌర్యపట్ల సంఘం ఆందోళన వెలిబుచ్చింది.

సమ్మెచేస్తున్న రైల్వే ఉద్యోగులకు మద్దతుగా దేశమంతటా కేంద్ర ప్రభుత్వోద్యోగుల నిరవధిక సమ్మె ప్రారంభించినందుకు సంఘం హర్షం వెలిబుచ్చింది. అంతర్జాతీయకార్మిక సంఘాల మద్దతు కూడా తమకు లభించినదని కార్యాచరణ సంఘం పేర్కొన్నది.

జాపూడి ప్రకటన

విజయవాడ, మే 11 : రైల్వే సిబ్బంది సమ్మెలో 75 శాతంమంది పాల్గొంటున్నారని, 90 శాతం మంది పనులలోకి వస్తున్నట్లు ప్రభుత్వం చెప్తున్న ప్రచారం పూర్తిగా అబద్ధమని శాసనమండలి సభ్యుడు శ్రీ జాపూడి యజ్ఞనారాయణ నిన్నఇక్కడ ఒక ప్రకటనలో తెలియజేశారు.

పోలీసు, సి. ఆర్. పి. దళాల జులుం అపరిమితంగా వున్నదని, దేశంలో ఈనాడు పోలీసు రాజ్యమే వున్నదని ఆయన తెలిపారు.

ఆర్థిక రంగంలో ప్రభుత్వం విఫలమైనదని, ప్రధానమంత్రి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికి రైల్వే సిబ్బంది సమ్మెను కావాలని చేయిస్తున్నారని శ్రీ జాపూడిఅన్నారు.

సంప్రతింపులు తిరిగి ప్రారంభించడానికి ముందు నాయకులందరినీ విడుదలచేసి, వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకొనాలని ఆయన కోరారు.

బెనర్జీ హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 10 : కేంద్ర ప్రభుత్వోద్యోగుల నిరవధిక సమ్మె విషయాన్ని నిన్న లోక్‌సభలో శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ (సి. పి.ఐ.) ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.

రక్షణ శాఖ ఉద్యోగ నాయకులను ఇప్పటికే వివిధ ప్రాంతాలలో అరెస్టు చేశారని, ఉద్యోగుల నాయకులను అరెస్టుచేయడం ద్వారా సమన్వయను ప్రభుత్వం జటిలం చేయరాదని ఆయన కోరారు.

కేంద్రసిబ్బంది సమ్మె పరిస్థితి

న్యూఢిల్లీ, మే 11 : సమ్మెచేస్తున్న రైల్వే సిబ్బంది వల్ల సంక్షోభం నూచకంగా నిరవధిక సమ్మె చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వోద్యోగుల కార్మికుల సమాఖ్య యిచ్చిన పిలుపును కేరళ, గుజరాత్, అస్సాంలలో మినహా మిగతా చోట్ల కేంద్ర ప్రభుత్వ సిబ్బంది విన్న పాటించలేదు.

రాజధానిలో కేంద్రప్రభుత్వ కార్యాలయాలన్నీ యథావిధిగా పని చేశాయి. భోజన విరామ సమయంలో మాత్రం రైల్వే ఉద్యోగులకు మద్దతుగా సభలు జరిగాయి.

పంజాబ్, హర్యానా రాష్ట్రాలలోను చండీఘర్ కేంద్రపాలిత ప్రాంతంలోను కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె పూర్తిగా విఫలమయినట్లు చండీఘర్ నుంచి వార్తలు అందాయి. అన్ని కేంద్ర కార్యాలయాలకు సిబ్బంది విధినిర్వహణకు హాజరయినారు.

పాట్నాలో ప్రధాన తపాలా కార్యాలయంలో కొద్దిమంది గుమాస్తాలు మాత్రం సమ్మెలో పాల్గొన్నారు. ప్రధాన తంతికార్యాలయం, ఆదాయంవస్తు కార్యాలయం మొదలయిన వాటిలో సమ్మెనిబట్టు పాటింపబడలేదు.

మధ్యప్రదేశ్‌లో బిలాస్‌పూర్‌లో తప్ప మిగతాచోట్ల తపాలా ఉద్యోగులు ఎవరూ నిన్న, సమ్మె చేయలేదని అధికార ప్రతినిధి చెప్పారు.

—:o:—

పార్లమెంటరీ పార్టీ ఎన్నికలు: నెహ్రూ పోరం సభ్యుల గెలుపు

న్యూఢిల్లీ, మే 11 : కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ వార్షిక ఎన్నికలలో వామపక్ష వర్గం వారు బాగా తెబ్బతిన్నారు. ఇటీవలివరకు నెహ్రూ పోరంగా ఉన్న వీరి సభ్యత్వర్హులు ప్రధాన పదవులను, కార్యవర్గంలో మెజారిటీ స్థానాలను కూడా సంపాదించారు. ఈ పోరం అధ్యక్షుడు శ్రీ ఎ. డి. శర్మ పార్టీ ఉపనాయకుడుగా ఎన్నికయ్యారు. ఈయనకు సభ్యత్వర్హత శ్రీఅబ్దుల్ ఖాదర్ కన్నా 92 వోట్లు ఎక్కువవచ్చాయి.

కేరళలో కొత్త పరిణామం

కోజికోడ్, మే 11 : ముస్లీంలీగ్‌కు చెందిన ఆర్గురు శాసన సభ్యులు ప్రభుత్వానికి తమ మద్దతును ఉపసంహరించుకుని శాసన సభలో ప్రతిపక్షాల స్థానాలలో కూర్చోవాలని నిన్న నిర్ణయించుకున్నారు. దీనితో శ్రీ అచ్యుతమీనన్ నాయకత్వానగల మిశ్రమమంత్రివర్గం పైనారిటీ మంత్రివర్గంగా తయారయింది. అయితే పైఆర్గురి నిర్ణయంవల్ల మంత్రివర్గానికి వెంటనే ఏలాంటి ముప్పులేదని మిశ్రమ ప్రభుత్వవర్గాల వారు అన్నారు.

సుందరకాండ

—యామిజాల పద్మనాభస్వామి

58 వ సర్గ

పృష్టశ్చ లంకా గమనం
రాక్షసానాంచ తం వధం
తత్సర్వంచ మయాఖ్యాత
సీతార్థ మితి జల్పితమ్ 133

లంకకి రావడం రాక్షసులను చంపడం. ఇదంతా సీతాదేవికోసం.. అని చెప్పాను.

తస్యాస్తు దర్శనాకాంక్షీ
ప్రాప్త స్త్వద్భవనం విభో!

ప్రభూ! అని మర్యాదగానే సంబోధించి మాటాడడానికి ఉపక్రమించాను. ఆదేవిని దర్శించడమే నారాకకి కారణం. అందుకే నీయింట కాలు పెట్టాను.

మారుత స్యౌరసః పుత్రో
వానరో హనుమానహమ్ 134

మారు వేషముతో వచ్చిన ఏ వ్యక్తినో అనుకోకు. నిజంగా నేను వానరుడనే. వాయు పుత్రుడను. నన్ను హనుమంతుడని అంటారు.

రామదూతంచ మాం విద్ధి
సుగ్రీవ సచివం కపిం
సోహం దత్తేన రామస్య
త్వత్సకాశ మిహాగతః 135

వానరరాజు సుగ్రీవునకు మంత్రిని. శ్రీరాముని దూతను. నన్ను నమ్ము. దూత కార్యం నెరవేర్చడమే ఉద్దేశముగా నీ దగ్గరకు వచ్చాను.

భ్రాణవాపి సమాదేశం
యదహం బ్రవీమితే
రాక్షసేశ! హరిశ్రేష్ఠం
వాక్య మాహ సమాహితమ్ 136

నేను చెప్పేమాటలన్నీ వానరేంద్రుడు సుగ్రీవుడు నీతో చెప్పమన్నవే. అవన్నీవుని అలాచేస్తే మేలు కలిగిస్తాయి. అంత మంచి మాటలవి వినుమ!

(సశేషం)

విజయవాడలో గూడ్సురైళ్ళ రాకపోకలు

విజయవాడ, మే 11 : విజయవాడరైల్వే కార్యాలయాలలోను, గూడ్సు షెడ్‌లలోనుఉద్యోగుల పోజరు సంఖ్య పెరిగిందని, అయితే స్టేషన్‌లలో పరిస్థితి కూడా మెరుగుపడుతోందని డివిజన్ సూపరింటెండెంట్ నిన్న సాయంకాలం విలేకరులకు తెలిపారు. విజయవాడ డివిజన్‌లో నిన్న 70 గూడ్సురైళ్ళను నడుపవలసుకున్నారు. అయితే బొగ్గు రైళ్ళు, నాలుగు ఇతర సరకుల రైళ్ళు ఈ డివిజన్‌గుండా ఇతర డివిజన్‌లకు మళ్లుతున్నాయి.

విజయవాడ డివిజన్‌లో పరిస్థితి మామూలుగా ఉన్నట్లు తెలియవచ్చింది. దక్షిణ మధ్యరైల్వేలో రైలుసర్వీసులు మామూలుగా ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే చెక్కురైళ్ళు విపరీతమైన ఆలస్యంగా నడుస్తున్నాయి.

నాల్తేరు ఆగ్నేయ రైల్వే మార్షలింగ్ యార్డ్‌లో పోజరు పరిస్థితి దిగనాసీల్చిపోయింది. నిన్న ఆక్కడ సుమారు అదికారులపూర్వకంగా వార్త వచ్చింది. మొత్తం 1711 మందిలో261 మంది నిన్న పోజరు కాగా నిన్న సుమారు200 మంది మాత్రమే పోజరయ్యారు.

మౌలాలి, యితర రైళ్ల చెక్కు గంటలు ఆలస్యంగా నడుస్తున్నాయి.

గుంటకల్ దక్షిణరైల్వేలో చెక్కురైళ్ళ రావడం పెరగడంజరిగింది. ఈడివిజన్‌లో మొన్న ఆరుగురు ఉద్యోగులను బర్తరఫ్ చేయడం జరిగింది. దీనితో బర్తరఫ్ అయిన వారిసంఖ్య 93 పెరిగింది.

విదేయులైన ఉద్యోగులను ఒత్తిడి చేసేందుకు విజయవాడ డివిజన్‌లో మరో నలుగురు ఉద్యోగులను దేశరక్షణ నిబంధనలకింద అరెస్టుచేయడం జరిగింది. సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ జీతన్‌సింగ్ లస్కరిని నిన్న ఉదయం హైదరాబాద్‌లో అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేశారు.

ఉత్తరాదిలో రైళ్లరాకపోకల్లో యథాస్థితి : దౌర్జన్య చర్యలు పెరుగుదల

న్యూఢిల్లీ, మే 11 : ఢిల్లీ ప్రాంతంలో స్యాసింజరు, గూడ్సు రైళ్ల రాకపోకలు మెరుగు పడలేదు. ఉత్తర రైల్వేలోని అన్ని కార్యాలయాలలోను పని స్తంభించిపోయింది.

మొన్నటినుంచి సమ్మెలో అధిక సంఖ్యాకులు వచ్చిచేరుతున్నారని ఓకోమెన్, షంటర్లు, లైన్‌మెన్, గార్డులు వీరిలో వున్నారని జాతీయ సమన్వయ సంఘం నిన్న ప్రకటించింది.

ఢిల్లీలోని రైల్వే కార్యాలయాలలో ఉద్యోగుల సంఖ్య మొన్నటి మాదిరిగానే చాలా తక్కువగా వున్నది. కొన్ని కార్యాలయాలు మూసివేయబడివున్నవి.

నిన్న రెండుచోట్ల 30 మంది రైల్వేఉద్యోగులను అరెస్టు చేశారు.

పశ్చిమ బెంగాల్‌లో దౌర్జన్య చర్యలు

సమ్మె ప్రారంభమై మూడు రోజులైనా ఆగ్నేయ, తూర్పు రైల్వేలలో పరిస్థితి మెరుగుపడలేదు.

హావురా స్టేషన్‌నుంచి 14 స్థానిక రైళ్లు మాత్రమే నిన్న బయలుదేరి వెళ్లాయి. మరి 14 రైళ్లు హావురా చేరాయి.

పెద్ద ఎత్తున అటకాయింపులు, సామూహిక దమనకాండ, విద్రోహ చర్యలు జరుగుతున్నవని అందుచేత గూడ్సులు, సబర్బన్ రైళ్ల ప్రయాణాలు మెరుగుపడలేదని తూర్పు రైల్వే ప్రతినిధి ఒకరు నిన్న కలకత్తాలో చెప్పారు.

హౌరా స్టేషన్‌లో బోగ్గు వ్యాగన్ల దగ్ధం

హావురాస్టేషన్‌వద్ద మొన్న 'కోల్‌ఫీల్డ్‌ఎక్స్‌ప్రెస్'కు చెందిన మూడు వ్యాగన్లు తగులబెట్టబడినవని, ఇందువల్ల రెండులక్షల రూపాయలు నష్టం వాటిల్లినదని ఆ ప్రతినిధి తెలియజేశారు.

అండాల్, సీతారాంపూర్, శ్రీరాంపూర్ మరికొన్ని ప్రాంతాలలో రైలుసర్వీసులు తొలగింపు, జంక్షన్ పాయింట్ల తొలగింపు కొట్టాటలు జరుగుతున్నట్లు సమాచారం చేరింది.

జాజాపద్ద, దనాపూర్‌వద్ద మొన్న పని చేస్తున్న రైల్వే సిబ్బందిని పెద్దిరిల్లినజనం తరిమివేశారని, సీల్దా గూడ్సు షెడ్‌వద్ద మొన్న ఇద్దరిని కొట్టారని, ధన్‌బాద్‌వద్ద బొగ్గు రవాణా అవుతున్న గూడ్సు రైలు డ్రయివరును కొట్టారని ఆయన వివరించారు.

గౌహతిలో 20 మంది స్త్రీల అరెస్టు

గౌహతిలోని రైల్వే కాలనీలో నిన్న 20 మంది మహిళలను అరెస్టు చేశారు.

నిదేయులైన సిబ్బందిని తీసుకుపోవడానికి వచ్చిన బస్సును వీరు అటకాయించినందుకు అరెస్టు చేశారు. మళిగాన్ రైల్వే ప్రధాన కార్యాలయం నిన్న నిర్మానుష్యంగా వుంది. ఉన్న తాధికారులు మాత్రమే అక్కడ కనిపించారని ఆ కార్యాలయాన్ని చూచివచ్చిన పి. టి. ఐ. విలేకరి తెలియజేశారు.

భోగం ముఖ్యమా ? ధాన్యం ముఖ్యమా ?

మనిషి మనుగడకు భోగం అవసరమా? లేక ధాన్యం ముఖ్యమా? అనేది వాదం జరుగుతుంది. స్నేహితురాండ్రు మధ్య. ఇద్దరూ వాళ్ల వాద ప్రతివాదాలను వ్రాత నాటకం ద్వారా చర్చించుకున్నారు.

పరస్పర అనురాగ బద్ధులయిన స్నేహితురాండ్రు మధ్య చిన్న బేదాభిప్రాయం ఏర్పడుతుంది. ఇద్దరూ విడిపోయారు. చివ్వగా ప్రారంభమైన వాళ్ల కోపం పెద్దదై వివాదాన్ని కక్కడం మొదలెట్టింది.

తన భర్త కలెక్టరు గదా, అతని చేతబంట్రోతును, అతడి భార్యను అవమానపరచడానికి ప్రయత్నించింది కలెక్టరు భార్య. ఆమె అనుకొన్నట్టు జరిగిందా, లేదా తెలియాలంటే అల్లురామలింగయ్య సమర్పించిన "బంట్రోతు భార్య మూడాల్సిందే. ఈ చిత్రానికి దాసరి నారాయణరావు దర్శకుడు. శ్రీవిద్య కలెక్టరు భార్య.

దినఫలం

12-5-1974 ఆదివారం

శక సం. 1896 వైశాఖ మాసం 22

★ మేషం : స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు.

★ వృషభం : మీ కార్యక్రమాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

★ మిథునం : సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

★ కర్కాటకం : కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

★ సింహం : రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. అడంబరంకోసం వ్యయం చేస్తారు.

★ కన్య : మీ కార్యక్రమాలు విఘాతంకంగా నెరవేరతాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు.

★ తుల : సామాన్యమైన పనులకు కూడా ఎంతో కృషి చేయవలసివస్తుంది. పుణ్య కార్యాలు నెరవేరతాయి.

★ వృశ్చికం : సంతోషకరమైన వార్తలను వింటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

